(సమగ్ర తెలుగు డిజిటల్ దినపత్రిక)

# ప్రజావేదిక

PRAJA VEDIKA TELUGU DAILY




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 4 సంచిక : 181 (కాంప్లిమెంటరీ కాపీ) ఎడిటర్:వెంకన్న 10-04-2026 పేజీలు : 6 Digital Edition



## బెంగాల్ మార్పు కోరుకుంటోంది.. రాష్ట్రం అంతటా నందిగ్రామ్ ఫలితాలే : ప్రధాని మోదీ

పశ్చిమబెంగాల్ లో ప్రధాని నరేంద్రమోదీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తృణమూల్ కాంగ్రెస్ (ఐవీజ) పార్టీపై విమర్శలు గుప్పించారు. ఐదేళ్ల క్రితం నందిగ్రామ్ లో సీఎం మమతాబెనర్జి ఓటమిని గుర్తుచేస్తూ.. ఈసారి పశ్చిమబెంగాల్ రాష్ట్రం అంతటా అదే ఫలితం పునరావృతమవుతుందని చెప్పారు. పశ్చిమబెంగాల్ మార్పును కోరుకుంటోందని, ఈ క్రమంలో బీజేపీ భారీ విజయాన్ని చూస్తామని వ్యాఖ్యానించారు. 2లో

# తక్షణ మరమ్మతులు

## ఎన్డీఎస్ఏ సూచనల మేరకు 3 బ్యారేజీలకు పనులు

### నిధులకు ఇబ్బంది లేదు.. మేడిగడ్డ వద్ద బేస్ క్యాంపు ఏర్పాటు.. నిత్యం పర్యవేక్షణ

### నేనే వచ్చి పరిశీలిస్తా.. అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి.. కాళేశ్వరం ప్రాజెక్టుపై సమీక్ష

హైదరాబాద్, ఏప్రిల్ 9: కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీలకు మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల మేరకు పనులను చేపట్టి, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. 2లో






హైదరాబాద్: తెలంగాణలో ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు భానుడి ప్రతాపం కనిపిస్తోంది. రెండు ఆవర్తన ద్రోణుల ప్రభావంతో వచ్చే వారంపాటు పొడి వాతావరణం నెలకొంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. 2లో





హైదరాబాద్ :తెలంగాణలో పలు చోట్ల రబీ సీజన్‌కు సంబంధించి వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఇబ్బందులు లేకుండా అధికారులు 8,251 సెంటర్లు ఏర్పాటు చేశారు. కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులు జమ చేయనుంది. అలాగే సన్నరకం ధాన్యానికి క్వింటాల్‌పై రూ.500 బోనస్ కూడా అందించనుంది. ఈ సీజన్‌లో 90 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు సేకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది..



## ఎప్పుడూ ప్రజా సమస్యల గురించి మాట్లాడే నాయకుడు జీవన్ రెడ్డి : కేటీఆర్

ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగిత్యాలలోని నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డిని కేటీఆర్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ..

కేసీఆర్, జీవన్ రెడ్డికి దశాబ్ధాలకుపైగా పరస్పర గౌరవం, స్నేహం ఎప్పుడి నుంచో ఉంది. 2లో




## కేరళ, అస్సాం, పుదుచ్చేరిలో ముగిసిన పోలింగ్

హైదరాబాద్: కేరళ, అస్సాం, పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. సాయంత్రం 5 గంటల వరకు.. కేరళలో 75.01 శాతం, అస్సాంలో 84.42 శాతం, పుదుచ్చేరిలో 86.92 శాతం పోలింగ్ నమోదైంది. ఈ ఎన్నికల కౌంటింగ్ మే 4న ఉండనుంది. 2లో



## జీవన్ రెడ్డిపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అసహనం

కాంగ్రెస్ పార్టీకి కొన్నిరోజుల క్రితం రాజీనామా చేసిన సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డిపై ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు చేయడాన్ని తప్పుబట్టారు.



## తమ మంత్రి కంపెనీలో అవినీతి జరిగిందని ముఖ్యమంత్రే చెప్పారు: -హరీశ్ రావు

తమ మంత్రి కంపెనీలో జరిగిన అవినీతిని తమ అధికారులే గుర్తుపట్టారని అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై హరీశ్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 2లో

## తెలంగాణలో దంచికొడుతున్న ఎండలు

హైదరాబాద్: తెలంగాణలో ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు భానుడి ప్రతాపం కనిపిస్తోంది. రెండు ఆవర్తన ద్రోణుల ప్రభావంతో వచ్చే వారంపాటు పొడి వాతావరణం నెలకొంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బుధవారం రాష్ట్రంలోని 20 జిల్లాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవడంతో ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. వచ్చే మూడ్రోజులు ఉష్ణోగ్రతలు 2-3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉంది. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెంలో అత్యధికంగా 41.6 డిగ్రీలు నమోదైంది. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## జీవన్ రెడ్డిపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అసహనం

కాంగ్రెస్ పార్టీకి కొన్నిరోజుల క్రితం రాజీనామా చేసిన సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డిపై ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు చేయడాన్ని తప్పుబట్టారు. ముఖ్యమంత్రిపై విమర్శలు జీవన్ రెడ్డికి సరికాదని అన్నారు. ఎమ్మెల్యేలందరూ కలిసి ఆయనను ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారని తెలిపారు.నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి ఇప్పుడు చేపడుతున్న పద్ధతికి తాము వ్యతిరేకమని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. జనాభా ఆధారంగా పునర్విభజన చేస్తే దక్షిణ భారతదేశం నష్టపోతుందని అన్నారు. దక్షిణ భారతదేశానికి అన్యాయం జరగకూడదనే తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు.బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వేర్వేరు కాదని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఈ రెండు పార్టీలు కలిసిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై చేస్తున్న విమర్శలకు ఆధారాలు ఉంటే హరీశ్ రావు చూపించాలని డిమాండ్ చేశారు. తాము చర్చకు సిద్ధమని సవాల్ చేశారు.

## ఎప్పుడూ ప్రజా సమస్యల గురించి మాట్లాడే నాయకుడు జీవన్ రెడ్డి : కేటీఆర్

ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగిత్యాలలోని నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డిని కేటీఆర్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్, జీవన్ రెడ్డికి దశాబ్ధాలకుపైగా పరస్పర గౌరవం, స్నేహం ఎప్పడి నుంచో ఉంది. రెండు సందర్భాల్లో నా కండ్ల ముందు జరిగినయ్ గుర్తొస్తున్నాయన్నారు.2014 జూన్ 2న కేసీఆర్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాల్లో వారి మొట్టమొదటి అధికారిక ప్రకటన ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోనే మొదలైంది. ఆ రోజు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒక ఆడిటోరియంలో మీటింగ్ జరిగింది. జీవన్ రెడ్డి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సీనియర్ నాయకుడు, ప్రతిపక్షానికి సంబంధించిన శాసనసభ్యులు.. కానీ కేసీఆర్ స్వయంగా ముందు జీవన్ రెడ్డికి మైక్ ఇవ్వండి అని చెప్పివారి మైక్ అందిస్తే వారు నేరుగా అభినందనలు చెప్పి జగిత్యాల ప్రజల తరపున నేను మిమ్మల్ని ఒకటి అడగ దలచుకున్నా బోర్నపల్లి గ్రామానికి సంబంధించి ఒక బ్రిడ్జి కావాలని ఒక్క మాట చిన్నగా అడిగారు. అప్పుడే మేం కొత్తగా మంత్రులైనం. కేసీఆర్ ఎట్లా స్పందిస్తరు చూస్తా ఉన్నం. సాధారణంగా చూస్తాం.. పరిశీలిస్తాం. అని చెప్పొచ్చు. జీవన్ రెడ్డి మీదున్న గౌరవం, ప్రేమ ఎట్టాంటిదంటే.. కేసీఆర్ రూ.70 కోట్ల బ్రిడ్జిని అక్కడికక్కడే మంజూరు చేసి కరీంనగర్ జిల్లాలోనే మొట్టమొదటి మంజూరు చేసిన బ్రిడ్జిని ఇచ్చారన్నారు..

కాంగ్రెస్‌లోనే కొనసాగారు..

2014 ఎన్నికల ముందు కేసీఆర్ జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. జీవన్ రెడ్డి నిబద్ధత గల నాయకుడు.. కాంగ్రెస్‌లోనే కొనసాగారు. అసెంబ్లీలో ఎప్పుడూ ప్రజా సమస్యల గురించి ముఖ్యంగా రైతుల చాలా గట్టిగా మాట్లాడే నాయకుడు. జగిత్యాల జిల్లాలో నిజాం షుగర్స్ చాలా ముఖ్యమైనదని.. దాన్ని ఖచ్చితంగా తెరిపించాల్సిందేనని విద్యాసాగర్ రావు, జీవన్ రెడ్డి ఇద్దరూ కొట్లాడేవారు. షుగర్ ఫ్యాక్టరీని ఖచ్చితంగా తెరిపించాల్సిందే.. మేం కూడా మాటిస్తున్నాం. కానీ పక్కనే ఉన్న మహారాష్ట్రలో (అప్పుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి) సహకార వ్యవస్థలో అక్కడి షుగర్ మిల్లులు చాలా బ్రహ్మాండంగా నడుస్తున్నయ్.

టెస్కాబ్ చైర్మన్, మాజీ అధ్యక్షుడు రవిందర్ రావు కూడా ఇక్కడే ఉన్నరు. అట్లా కో ఆపరేటివ్ వ్యవస్థను బాగు చేస్తే బాగుంటది జీవన్ రెడ్డి గారు ఒకవేళ మీకు కావాలనుకుంటే ప్రభుత్వం నుంచి రూ.250 నుంచి 300 కోట్లు పెట్టేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నామని.. అవసరమైత మీరే దానికి చైర్మన్‌గా ఉండండి.. అని చెప్పి నిండు శాసనసభలో కేసీఆర్ ఆనాడు జీవన్ రెడ్డిగారికి ఎలాంటి భేషజానికి పోకుండా ఓపెన్‌గా చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు.అంతకుముందు జగిత్యాల శివారులో బీఆర్ఎస్ శ్రేణులు కేటీఆర్‌కు స్వాగతం పలికాయి. అక్కడి నుంచి బైక్ ర్యాలీతో జీవన్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. కేటీఆర్ రాకతో జీవన్ రెడ్డి నివాసంతో పాటు జగిత్యాల పట్టణం గులాబీమయంగా మారింది.

## వడ్ల కొనుగోలు ప్రారంభం..




రెండు రోజుల్లోనే ఖాతాల్లోకి డబ్బులు

హైదరాబాద్ :తెలంగాణలో పలు చోట్ల రబీ సీజన్‌కు సంబంధించి వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఇబ్బందులు లేకుండా అధికారులు 8,251 సెంటర్లు ఏర్పాటు చేశారు. కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులు జమ చేయనుంది. అలాగే సన్నరకం ధాన్యానికి క్వింటాల్‌పై రూ.500 బోనస్ కూడా అందించనుంది. ఈ సీజన్‌లో 90 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు సేకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## తక్షణ మరమ్మతులు

హైదరాబాద్, ఏప్రిల్ 9:

కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీలకు మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల మేరకు పనులను చేపట్టి, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో గురువారం మంత్రి ఉత్తమ్‌తో కలిసి కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. మరమ్మతుల కోసం ప్రత్యేక కార్యాచరణను రూపొందించి నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించిన నిర్మాణ సంస్థలను అప్రమత్తం చేయాలన్నారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (సీడబ్ల్యూపీఆర్ఎస్) ఆధ్వర్యంలో జరుగుతున్న పరీక్షలు, నమూనాల సేకరణను వర్షాకాలం ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నీటిపారుదల శాఖ, సీడబ్ల్యూపీఆర్ఎస్, బ్యారేజీల నిర్మాణ సంస్థలు, డిజైన్ కన్సల్టేషన్ సంస్థలతో బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పనిలో సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) సభ్యులు ఉండేలా చూడాలని నిర్దేశించారు. మేడిగడ్డలో కుంగిపోయిన పిల్లర్లే కాకుండా మొత్తం 1.6 కిలోమీటర్ల బ్యారేజీని అధ్యయనం చేయాల్సి ఉంటుందని ఇంజనీర్లు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. మేడిగడ్డ దగ్గర 500 బోరు బావులు తవ్వాల్సి ఉందని పేర్కొనగా.. ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని సీఎం ఆదేశించారు. ఇందుకు కావాల్సిన యంత్రాలను సమకూర్చుకుని, వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని నిర్దేశించారు. మరమ్మతులకు సంబంధించిన డిజైన్లు సిద్ధం చేయాలని, డిసెంబరు దాకా చేయాల్సిన పనులపై షెడ్యూల్ సిద్ధం చేయాలన్నారు. పనుల్లో జాప్యం జరగడానికి వీలు లేదని, నిధుల విషయంలో ఇబ్బంది ఉండబోదని స్పష్టం చేశారు. మేడిగడ్డ వద్ద బేస్ క్యాంపు ఏర్పాటు చేయాలని సూచించారు. పనులు ప్రారంభమయ్యాక తాను స్వయంగా వచ్చి పరిశీలిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, నీటిపారుదశాఖ కార్యదర్శి శ్రీధర్ , సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బెంగాల్ మార్పు కోరుకుంటోంది.. రాష్ట్రం అంతటా నందిగ్రామ్ ఫలితాలే : ప్రధాని మోదీ

పశ్చిమబెంగాల్ లో ప్రధాని నరేంద్రమోదీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీపై విమర్శలు గుప్పించారు. ఐదేళ్ల క్రితం నందిగ్రామ్ లో సీఎం మమతాబెనర్జి ఓటమిని గుర్తుచేస్తూ.. ఈసారి పశ్చిమబెంగాల్ రాష్ట్రం అంతటా అదే ఫలితం పునరావృతమవుతుందని చెప్పారు. పశ్చిమబెంగాల్ మార్పును కోరుకుంటోందని, ఈ క్రమంలో బీజేపీ భారీ విజయాన్ని చూస్తామని వ్యాఖ్యానించారు.

నందిగ్రామ్‌లో ఐదేళ్ల క్రితం ఏం జరిగిందో ఇప్పుడు భవానీపూర్‌తోపాటు మొత్తం బెంగాల్‌లోనూ అదే ఫలితం వస్తుందని ప్రధాని జోష్యం చెప్పారు. ఇవి సాధారణ ఎన్నికలు కావని, ఈ ఎన్నికలు అభివృద్ధికి, బెంగాల్ చరిత్రను తిరగరాయడానికి ఎంతగానో తోడ్పడతాయని అన్నారు. భారత్ ఎంతో వేగంగా అభివృద్ధి చెందినప్పటికీ టీఎంసీ ప్రభుత్వం బెంగాల్ అభివృద్ధికి అడ్డుపడుతోందని విమర్శించారు. ప్రైవేటు సెక్టార్లలో సామాన్యులను ఉద్యోగాల నుంచి తొలగించి చొరబాటుదారులకు అవకాశం కల్పిస్తోందని ఆరోపించారు.బీజేపీ అధికారంలోకి రాగానే రాజ్యాంగం ప్రకారం టీఎంసీ చేసిన మోసాలను బయటకు తీస్తామని, బెంగాల్ యువతకు వ్యతిరేకంగా తృణమూల్ చేసిన పాపాలు వందేళ్లు గడిచినా తొలగిపోవని మోదీ వ్యాఖ్యానించారు. ఒక్కసారి డబుల్-ఇంజిన్ సర్కార్ అధికారంలోకి రాగానే కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ ఇక్కడ అమల్లోకి వస్తాయని చెప్పారు. బెంగాల్ ప్రజలకు ఆరు హామీలు ఇస్తున్నానని అన్నారు. అన్యాయానికి గురైన ఆడబిడ్డల కేసులను తిరగదోడుతామని, అవినీతికి సాయం చేస్తున్న చట్టాలను రూపుమాపుతామని తెలిపారు.

తృణమూల్ ప్రభుత్వంలో కుంభకోణాలకు, అవినీతికి పాల్పడిన వారిని జైలుకు పంపిస్తామని ప్రధాని అన్నారు. శరణార్థులకు రాజ్యాంగం ప్రకారం ప్రత్యేక హక్కులను కల్పిస్తామని, చొరబాటుదారులను మాత్రం దేశం నుంచి తరిమికొడతామని చెప్పారు. ఒక్కసారి బీజేపీ అధికారంలోకి రాగానే 7వ వేతన కమిషన్‌ను అమల్లోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు.

## తమ మంత్రి కంపెనీలో అవినీతి జరిగిందని ముఖ్యమంత్రే చెప్పారు: హరీశ్ రావు

తమ మంత్రి కంపెనీలో జరిగిన అవినీతిని తమ అధికారులే గుర్తుపట్టారని అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై హరీశ్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అనుమతులు లేకుండానే నడుపుతున్నారని రాఘవ కన్ స్ట్రక్షన్స్‌కు అధికారులు నోటీసులు ఇచ్చారని గుర్తు చేశారు.

పొంగులేటికి చెందిన ఈ కంపెనీలో అవినీతి జరిగిందని సీఎం చెప్పడం, అధికారులు నోటీసులు ఇవ్వడం తప్పా లేక తన కంపెనీపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పింది తప్పా అని ప్రశ్నించారు. నాలుగు శాఖలకు చెందిన అధికారులు ఈ కంపెనీకి మూడుసార్లు నోటీసులు ఇచ్చారని తెలిపారు. తన కంపెనీ విషయంలో ముఖ్యమంత్రి తప్పు చెప్పారని సభలోనే పొంగులేటి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ఆయన పొంగులేటి కాదని, పొంగు'లూటీ' అని ఎద్దేవా చేశారు.నాదర్‌గుల్ భూముల వ్యవహారం గురించి మాట్లాడుతూ, రెండున్నరేళ్లుగా ఆ భూమిని ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు. అది ప్రభుత్వ భూమి అయితే స్వాధీనం చేసుకోకుండా హైడ్రా ఏం చేస్తోందని నిలదీశారు.

హైడ్రా కేవలం పేదల ఇళ్ల పైకి మాత్రమే వెళుతుందా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ధాన్యం ఉత్పతి, కేటాయింపుల వ్యత్యాసాన్ని తగ్గించండి

**-కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి మంత్రి ఉత్తమ్ లేఖ**



హైదరాబాద్:

రాష్ట్రంలో పెరుగుతున్న వరి ఉత్పత్తి, కేంద్రం కేటాయిస్తున్న ధాన్యం సేకరణకు మధ్య నెలకొన్న వ్యత్యాసాన్ని తగ్గించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు గురువారం ఆయన కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి డిమాండ్లతో కూడిన లేఖ రాశారు. రైతులు నష్టానికి లోనుకాకుండా కాపాడుతూనే, అదనపు నిల్వలను నిర్వహించడంలో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని కోరారు. ఎఫ్‌సీఐ ముడి బియ్యం లక్ష్యాన్ని తగ్గించిందని పేర్కొన్నారు. రబీ సీజన్‌కు ఐదు లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఉడికించేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం 8.45 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఇంకా సరఫరా కావాల్సి ఉందని పేర్కొన్నారు. దీని గడువు ఈ ఏడాది ఫిబ్రవరితో ముగిసిపోయిందని తెలిపారు.

తేమ స్థాయి తక్కువగా ఉన్న దానిని ఉడకబెట్టిన బియ్యంగా మార్చేందుకు కేంద్రం అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. రైస్ మిల్లర్లు కేవలం ఐదు శాతం మాత్రమే సరఫరా చేసేందుకు సూత్రప్రాయంగా అంగీకరించారనీ, దాన్ని ఆచరణలో పెట్టాలని సూచించారు. డిసెంబర్ 2023లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఖరీఫ్, రబీ సీజన్ రెండింటిలోనూ వరి ఉత్పత్తిలో గణనీయంగా పెరిగిందని తెలిపారు. రైతులకు కనీస మద్దతు ధర అందించడం, నష్టానికి అమ్ముకోకుండా నివారించేందుకు వికేంద్రీకృత సేకరణ పథకం కింద భారత ప్రభుత్వం తరపున వరిని సేకరిస్తోందని గుర్తు చేశారు. అయితే, కస్టమ్ మిల్డ్ రైస్, ఉడకబెట్టిన బియ్యం లక్ష్యాలను తగ్గించాలన్న కేంద్ర నిర్ణయంతో తెలంగాణ అదనపు నిల్వలు, నిల్వ ఖర్చులు, మిల్లింగ్ ఖర్చులు, వడ్డీ బాధ్యతలతో సతమతమవుతోందని గుర్తు చేశారు. లక్షలాది మంది రైతులను కాపాడేందుకు సేకరణ కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రతి రెవిన్యూ గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి





**రెవిన్యూ అధికారికి వినతి పత్రం**
**అందజేసిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు....**

**బోనకల్ ఏప్రిల్ 09 ప్రజావేదిక ప్రతినిధి:**

బోనకల్ రెవిన్యూ కార్యాలయం ముందు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు బోనకల్ మండల రైతులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది మొక్కజొన్న రైతులకు కనీస గిట్టుబాటు ధర, కొనుగోలు కేంద్రాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోర విఫలమైందని, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఇదే బోనకల్ మండలంలో అకాల వర్షాల కారణంగా పంట నష్టం జరిగితే స్వయంగా కేసీఆర్ వచ్చి పంటలను పరిశీలించి నష్టపరిహారం అందజేశారు, విరివిగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర అందించిన నిజమైన రైతు పక్షపాతి కేసీఆర్ అని కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు సరైన సమయంలో బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బానోత్ కొండ, మండల రైతు నాయకులు వేమూరి ప్రసాద్, మండల కార్యదర్శి నాగేశ్వరరావు, మండల నాయకులు పారా ప్రసాద్, కాకాని శ్రీనివాస్, గద్దల వెంకటేశ్వర్లు,నరేష్, కొనకంచి నాగరాజు, బంధం నాగేశ్వరరావు, మల్లికార్జున్ రావు, ఎనమద్ది శ్రీనివాస్,మాజీ సర్పంచ్ జెగ్రిపోతుల రవీంద్ర, రామకృష్ణ, రాజారావు,కంచర్ల అచ్చయ్య,గుడిద శ్రీరామ్, బాలబోయిన చంటి తదితర పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, రైతులు హాజరైనారు.

## రోడ్లు పై కుప్పలుతెప్పలుగా చికెన్ వ్యర్థ పదార్థాలను డోజర్ సాయంతో తొలగించిన గ్రామ సర్పంచులు.



**చింతకాని ఏప్రిల్ 09 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు**

చింతకాని మండల పరిధిలో నామవరం మత్కేపల్లి బస్ స్టేషన్ మొదలుకొని, నలబంధం బ్రిడ్జి, నాగులవంచ వెళ్లే రోడ్డు ఇరువైపులా, ఇష్టం సారంగా చికెన్ వ్యర్ధపదార్థాలను ప్రక్కకు వేయడంతో అక్కడకు కుక్కల గుంపు చేరుకొని, ఈ వ్యర్థాలను రోడ్డు పైకి లాక్కొని రావడంతో వాహనదారులు దుర్వాసనతో పాటు కుక్కల భయానికి తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. రోడ్డుపై గుంపులు గుంపులుగా కుక్కలు తిరుగుతూ దారులపై వచ్చేవారిని కరుస్తున్నాయి. కొన్ని కుక్కలకు గజ్జి వ్యాధి పట్టుకోగా స్థానికులకు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీధి కుక్కలు కొత్త రోగంతో బక్కచిక్కి పోతున్నాయి. వాటి శరీరంపై ఉన్న బొచ్చు ఊడిపోతుంది. ఈ వ్యాధి ఒకదాని నుండి మరొక దానికి వ్యాపించడం భయాందోళన కలిగిస్తుంది. ద్విచక్ర వాహనాల వెంట, కాలినడకన పోయే వారిపై కుక్కల దాడిలో పలువురు గాయపడ్డ ఘటనలు కూడా ఉన్నాయి. ఈ సమస్యను తెలుసుకున్న మత్కేపల్లి నామవరం, జగన్నాథపురం తిర్లాపురం గ్రామాల సర్పంచులు గురువారం నాడు డోజర్ సహాయంతో లోపలకి నెట్టటం జరిగినది. ఇక్కడ చికెన్ వ్యర్ధపదార్థాల చుట్టుపక్కల నాగులవంచ చికెన్ దుకాణదారులు ఎవరైనా పోస్తే, చరవాణి సహాయంతో వీడియో గాని ఫోటోలు సర్పంచులకు పంపిస్తే వారిపై జరిమానా , కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత్కేపల్లి నామవరం, జగన్నాథపురం,తిర్లాపురం, గ్రామాల నుండి పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ చో వెరీధర్ హమ్ ఆశ కార్యక్రమం నిర్వహణ.

**చింతకాని ఏప్రిల్ 09 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు**



మండల పరిధిలోని లచ్చగూడెం అంగన్వాడి 2లో సెంటర్ నందు హెల్త్ చో వెరీధర్ హమ్ ఆశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో... గర్భిణీ స్త్రీల నమోదును,గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. మరియు పిల్లల ఎత్తు బరువులను, చూడడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సత్యవేణి, హెల్త్ వెరీధర్ చో ఆశ నిర్మల, రత్నకుమారి, అంగన్వాడీ టీచర్ రమాదేవి, ఆశవర్కర్ రాణి, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో
# సీసీ కెమెరాలు ఎంతో కీలకం.









-రోడ్డు భద్రతే ప్రాణానికి రక్షణ.
-హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి.
-అరైవ్ అలైవ్ కార్యక్రమంతో ప్రమాదాల నివారణ.
-కొత్తపేటలో సీసీ కెమెరాల ఏర్పాటు.
-కొత్తపేటలో హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీ.
-కొత్తపేటను మత్తుపదార్థాల రహిత గ్రామంగా చెయ్యాలి.
-జిల్లా ఎస్పి డా.శబరిష్.

**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,ఏప్రిల్ 9.**

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని మహబూబాబాద్ జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్ అన్నారు.గురువారం కొత్తపేట పంచాయతీలో సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపేట పంచాయతీలో ప్రధాన ఏరియాలతో 24 సీసీ కెమెరాలను ఏర్పాటు చెయ్యడం పట్ల సర్పంచ్ ప్రవీణ్ నాయక్ ను అభినందించారు.సీసీ కెమెరాలతో అసాంఘీక శక్తులను, అరాచకాలను అరికట్టడంతో పాటు చోరీలను అరికట్టవచ్చన్నారు.ఒక సీసీకెమెరా 100 మంది పోలీసులతో సమానమని మండలంలోని అన్ని గ్రామాల్లో సర్పంచుల ఆధ్వర్యంలో సీసీటీవీలు ఏర్పాటుచేసుకొని శాంతి భద్రతల పరిరక్షణలో తమవంతు భాగస్వామ్యన్ని అందించాలని సూచించారు.కొత్తపేట గ్రామాన్ని మత్తు పదార్థాల రహిత గ్రామంగా సర్పంచ్ తీర్చిదిద్దుతామని మాట ఇచ్చారని అందుకు పోలీస్ శాఖ నుండి సహాయసహకారాలు అందిస్తామన్నారు.

అరైవ్ అలైవ్ కార్యక్రమం గురించి డా.శబరిష్ కొత్తపేట గ్రామ ప్రజలకు రోడ్డు భద్రతపై ముఖ్య సూచనలు చేశారు..ఈ సందర్భంగా హెల్మెట్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ..రెండు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,పిలియన్ రైడర్ కూడా హెల్మెట్ పెట్టుకోవాలని,మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచించారు.ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్నట్లు ఎస్పి తెలిపారు.ఇంటి నుంచి బయలుదేరిన ప్రతి వ్యక్తి సురక్షితంగా తిరిగి ఇంటికి చేరుకోవాలని కుటుంబ సభ్యులకు హామీ ఇవ్వాలనే భావనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని చెప్పారు.కాబట్టి ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతను అత్యంత సీరియస్ గా తీసుకోవాలని సూచించారు.అయితే అరైవ్ అలైవ్ కార్యక్రమం ప్రారంభమైన తర్వాత మరణాల రేటు సుమారు 20 శాతం తగ్గిందని ఎస్పీ తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు చాలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి 7500 మందికి పైగా ప్రజలను చైతన్యవంతం చేశామని చెప్పారు.ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో స్పష్టమైన అవగాహన కల్పించడం జరిగిందన్నారు.పోలీసులు ప్రజల భద్రత కోసం పనిచేస్తున్నారని, అందరూ పోలీసులకు సహకరించలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీఐ రవీందర్,ఎస్ఐ తిరుపతి,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మూల మధుకర్ రెడ్డి, ఉప సర్పంచ్ రావి విరభద్రరావు,గార్ల ఎస్ఐ సాయికుమార్, తిరుమల ప్రభాకర్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చింతకాని మండల తహసిల్దార్ వినతి పత్రం సమర్పించిన బిఆర్ఎస్ నాయకులు



– చింతకాని మండల బిఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

చింతకాని ఏప్రిల్ 09 ? ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు

చింతకాని మండల తహసిల్దార్ కార్యాలయంలో చింతకాని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోమొక్కజొన్న రైతుల సమస్యలు మరియు కొనుగోలు కేంద్రాలపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, చింతకాని మండల నాయకులు, చింతకాని మండల పరిధిలో 26 గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,సర్పంచులు, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని గురువారం నాడు భారీ ఎత్తున చింతకాని మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు.

మొక్కజొన్న కొనుగోలు విషయంలో ఘోర విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

ప్రతి రెవిన్యూ గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి.

మొక్కజొన్నకు కనీసం క్వింటాకు రూ. 2600 మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఎకరానికి 26 క్వింటాలు కొనాలి అనే నిబంధన ఎత్తివేసి రైతు పండించిన ప్రతి గింజ ను కొనాలి.

గత కెసిఆర్ ప్రభుత్వంలో కరోనా టైం లో కూడా ప్రతి రెవిన్యూ గ్రామములో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతు పండించిన ప్రతి గింజను కొన్ని ఘనత కేసిఆర్ గారిది

కాని రైతు పక్షపాతి అని చెప్పుకునె కాంగ్రెస్ పార్టీ రైతులను అత్యంత నిర్లక్ష్యం చేస్తుంది.

రైతులకు న్యాయం చేయాలని చింతకాని మండల తహసిల్దార్ ముందు రైతులతో కలిసి ధర్నా నిర్వహించి రెవిన్యూ అధికారికి బ్లేడ్ బాబ్జి కి వినతి పత్రం సమర్పించారు.

కొనుగోలు కేంద్రాల ఆలస్యం వల్లపంట చేతికి వచ్చి 15 రోజులు దాటినా, ఐకేపీ కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించాల్సి వస్తోంది.

తక్కువ మద్దతు ధరతో క్వింటాకు రూ. 1700 కంటే తక్కువ ధరకు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారని, దీనివల్ల పెట్టుబడి కూడా రావడం లేదని రైతుల ఆవేదన.

అధిక దిగుబడి – తక్కువ ధర రావటం వల్ల యాసంగిలో రికార్డు స్థాయిలో మొక్కజొన్న దిగుబడి వచ్చినప్పటికీ, సరైన మార్కెటింగ్ సౌకర్యాలు లేక రైతులు నష్టపోతున్నారు.

ప్రతి గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు బస్తాలు, మొక్కజొన్నలు కాటా వేసిన వెంటనే ఎగుమతి చేయాలని రైతుల కోరుతున్నారు. అకాల వర్షాలతో మొక్కజొన్న పంట దెబ్బతిన్నది, ఇప్పటికే రైతులు ఆందోళన చెంది మనస్థాపకు గురైనారు.వెంటనే ప్రభుత్వం స్పందించి కొనుగోలు కేంద్రాలు తెరిచి, క్వింటాకు కనీస మద్దతు ధర కల్పించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ లో తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు నాయకులు మంకెన రమేష్, మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు , పొనుగోటి రత్నాకర్ సర్పంచులు కొండూరి పరిశుద్ధ రావు కోమట్ల గూడెం సర్పంచ్ చాపల మడుగు వీరబాబు తిర్లాపురం సర్పంచ్ , రైతుబంధు గ్రామ అధ్యక్షులు మాజీ గడ్డం శ్రీనివాసరావు, నన్న క కోటయ్య, ఆకుల చంద్రయ్య, పిన్నెల్లి శ్రీనివాసరావు,యువజన అధ్యక్షులు నేరద,గ్రామ అధ్యక్షులు చెవుల వెంకటప్రసాద్ , నర్సింపురం అధ్యక్షులు నన్నక నరసరావు, నన్నక గోవిందరావు, మాజీ సర్పంచ్ నామవరం కొండలు , గాంధీనగర్ అధ్యక్షుడు కొండలు, బసాపురం మాజీ సర్పంచి సోమా నాగేశ్వరావు, పలనీడి కొండలు ,చింతకాని పిఎస్సీ మాజీ డైరెక్టర్ అంజయ్య, చింతకాని మత్స్యకార సంఘం అధ్యక్షులు జరగబోయన కృష్ణ , బంధం చిన్నకృష్ణ , తిర్లాపురం ఉప సర్పంచ్ గోగుల నరసింహారావు, యువజన నాయకులు కొప్పూరు నవీన్,ఎస్.కె మేరా సాబ్ ,ఆదినారాయణ, అల్లిక నరేష్, గోగుల ప్రసాద్, మరీదు శీను, చింతకాని మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీల అభివృద్ధికి నిధులు ఇవ్వండి. -మంత్రి సీతక్కను కలిసిన సర్పంచులు.



**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,ఏప్రిల్ 9.**

బయ్యారం మండలంలోని 29 పంచాయతీలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు ఇచ్చి ఆదుకోవాలని బయ్యారం మండల గ్రామ పంచాయతీ సర్పంచులు గిరిజన శిశు సంక్షేమ,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రం అందించారు.మండలంలో గురువారం కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ ఇంటికి రావడంతో సర్పంచులు మంత్రిని,ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్యను కలిసి గ్రామాల అభివృద్ధిలో భాగంగా బోర్వెల్,సిసి రోడ్లు,సోలార్ లైట్లు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించేందుకు నిధులు మంజూరు చేసే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మూల మధుకర్ రెడ్డి,సర్పంచ్ లు భూక్యా ప్రవీణ్ నాయక్,బానోత్ లింగా నాయక్,సరస్వతి రాందాసు నాయక్, వెంకన్న,వనిత,తిరుమల ప్రభాకర్ రెడ్డి,వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ నేతృత్వంలో అన్నారుగూడెంలో ఇందిరమ్మ గృహాల సర్వే ప్రక్రియ వేగవంతం .



**తల్లాడ, ఏప్రిల్ 09, ప్రజా వేదిక న్యూస్ ప్రతినిధి.**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం అన్నారుగూడెం పంచాయతీలో సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ నేతృత్వంలో రెండవ విడత ఇందరమ్మ గృహాల సర్వే ప్రక్రియ వేగవంతం అయ్యింది. ఆమేరకు గురువారం సర్పంచ్ ప్రభాకర్ తానే స్వయంగా పంచాయతీ సిబ్బందితో స్థానికంగా ఉన్న గృహాలు సందర్శించి,గృహాల యొక్క స్థితిని,పరిసరాల ప్రభావతను తెలుసుకుంటున్నారు, నిర్మాణానికి యోగ్యమైన ఇంటి స్థలాన్ని పరిశీలించి,కుటుంబ ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకొని గృహాన్ని నిర్మించుకునేందుకు తగు అవకాశాలపై పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వరావుతో కలిసి పర్యవేక్షించారు.

ఈ కార్యక్రమంలో ఆయన వెంట సంబంధిత వార్డు మెంబర్,యువ నాయకులు రాచబంటి వంశీ, స్థానిక నాయకులు ఇస్నపల్లి శ్రీనివాసరావు,రాచబంటి సూరి,చందు,కొత్తూరి శ్రీనివాసరావు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## "మిలర్ల, కమిషన్ ఏజెంట్ల దోపిడీ నుండి రైతాంగాన్ని కాపాడాలి

**కోదాడ ఏప్రిల్ 9**
**ప్రజా వేదిక ప్రతినిధి**



వరి కోతలు మొదలయ్యాయని, తక్షణమే అంతటా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మిలర్ల, కమీషన్ ఏజెంట్ల దోపిడీ నుండి రైతాంగాన్ని కాపాడాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. రైస్ మిల్లర్లు, కమీషన్ ఏజెంట్లు మద్దతు ధర చెల్లించకుండా తరుగు పేరుతో తూకాన్ని తగ్గిస్తూ రైతాంగాన్ని దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఈ దోపిడీని అరికట్టాలంటే తక్షణమే అంతటా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేసారు. అఖిలపక్ష రైతు సంఘాల ప్రతినిధుల సమక్షంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్, కమీషన్ ఏజెంట్స్ అసోసియేషన్ సభ్యులతో ఆర్డీవో తక్షణమే ఒక సమావేశాన్ని నిర్వహించి ప్రభుత్వ నిబంధనలను తుచ తప్పకుండా పాటించాలని, పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించాలని విజ్ఞప్తి చేసారు. అలా చేయని పక్షంలో మిల్లర్ల, కమీషన్ ఏజెంట్ల దోపిడీకి గురై అమాయక రైతాంగం తీవ్రంగా నష్ట పోతుందని ఆవేదన వ్యక్తం చేసారు.

## ప్రజా పాలన ప్రభుత్వంలోనే ప్రజలకు న్యాయం,చివరి వరకు ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం





**కల్లూరు ఏప్రిల్ 9**
**ప్రజా వేదిక న్యూస్ ప్రతినిధి**

కల్లూరు మండల పరిధి పుల్లయ్య బంజరు, విశ్వ బ్రాహ్మణ కాలనీ, చెన్నూరు పెద్ద కోరుకొండి గ్రామాలలో గురువారం సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహాయ సకారంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసి మహిళా చైర్మన్ భాగం నీరజ మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ లు ప్రారంభించారు అనంతరం కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు రైతు బంధు సన్నాలకు బోనస్, ప్రతి ఒక్క కౌలు రైతుకు ప్రోత్సాహం అందించిన ఏకైక ప్రభుత్వం ప్రజాపాలన ప్రభుత్వం అని రైతుల శ్రేయస్సు లక్ష్యశీగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో రైతే రాజుగా లక్ష్యసాధనలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వ్యవసాయానికి 24 గంటలు ఉచితంగా రైతులకు విద్యుత్ భూమి పన్ను లేకుండా, రైతు పొలానికి పెట్టుబడి కింద ఉచితంగా రైతు భరోసా, పండించిన ధాన్యానికి బోనస్ రూపంలో క్వింటాకు రూ,500 రూపాయలను అందించి రైతుల కష్టానికి ప్రతిఫలంగా రైతే రాజుగా తీర్చిదిద్దిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు అనంతరం ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ కల్లూరు వ్యవసాయ మార్కెట్ పరిధిలోని అన్ని సొసైటీలకు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ యొక్క ఆలోచనల మేరకు రైతులకు అందుబాటులో గన్ని బ్యాగులు ట్రాన్స్పోర్ట్ సౌకర్యము వర్షాలు ఏర్పడితే గింజ తడవకుండా పట్టాలను ముందస్తుగానే స్టాక్ పెట్టి రైతులకు సొసైటీల ద్వారా అందించిన ఏకైక ఎమ్మెల్యే మన సత్తుపల్లి శాసన సభ్యురాలు అని నిరంతరం ప్రజల శ్రేయస్సు తన శ్రేయస్సుగా భావించిన ఏకైక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాఘమై దయానంద్ అని అన్నారు. అంతేకాకుండా చివరి వరకు ప్రతి ధాన్యం గింజలు కొనుగోలు చేస్తామని వారు తెలిపారు అందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం రేవంత్ రెడ్డి పాలనలో ప్రతి రైతుకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్లూరు తాసిల్దార్ బ్రహ్మేశ్వర రావు,కల్లూరు టు మహిళా ఆర్ ఐ సుజాత , కౌన్సిలర్లు బీరవల్లి మాధవ్ , జిల్లెల్ల స్వాతి భాస్కర్ రెడ్డి, కిష్టంశెట్టి లక్ష్మీ కొండల్ , చెన్నూరు గ్రామపంచాయతీ సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు ,మాజీ సర్పంచ్ చిరసాని జమలయ్య,ఉప సర్పంచ్ నలజాల కిషోర్ ,మంగపతి పసుమర్తి మోహన్రావు, రావూరి వెంకటేశ్వరరావు, శ్రీరామ్ యాదవ్, డిసిసిబి సూపర్వైజర్ ప్రవీణ్ ,సొసైటి సీఈవో మేరుగు వెంకటేశ్వర్లు, ఏ ఈ ఓ వెంకటలీల,మాధల వెంకటేశ్వరరావు శీలం రామిరెడ్డి, పోట్రు ప్రసాద్ చౌదరి, సంగెపు శివ , బీరవల్లి రాము ,గంతోటి వెంకటేశ్వర్లు , కోట శ్రీను, కోమటి రాంబాబు, దేవవరపు సత్యనారాయణ, దేవభక్తిని కృష్ణకుమారి, మల్లికార్జున రావు, వేము నాగమణి , గొర్రెపాటి వేణు దేవకర్ణ ,ఇరుకు వెంకటి లైట్ల శ్రీనివాస్ ,బి బేబీ, బి శ్రీదేవి, డి రాజేశ్వరి, వివిధ గ్రామాల నుండి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## భగవద్గీత కంఠస్థ పోటీల్లో 'బాల భారతి' విద్యార్థుల ప్రభంజనం..

### - 8 మంది విద్యార్థులకు బంగారు పతకాలు.

**తల్లాడ, ఏప్రిల్ 9 , ప్రజావేదిక ప్రతినిధి.**

ఆధ్యాత్మిక రాజధాని మైసూరులోని అవధూత దత్తపీఠం నిర్వహించిన భగవద్గీత కంఠస్థ పోటీల్లో స్థానిక బాల భారతి విద్యాలయం విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకాలను కైవసం చేసుకున్నారు. ఆన్లైన్ ద్వారా నిర్వహించిన ఈ కఠినమైన పోటీల్లో విద్యార్థులు తమ అసాధారణ జ్ఞాపకశక్తితో పాఠశాల కీర్తిని దశదిశలా చాటారు.భగవద్గీతలోని మొత్తం 18 అధ్యాయాలలోని 738 శ్లోకాలను ఎలాంటి ఉచ్చారణ దోషాలు లేకుండా, స్పష్టమైన యాసతో పఠించి వీరు విజేతలుగా నిలిచారు. ఇంత చిన్న వయసులో వేల శ్లోకాలను అనర్గళంగా




గుర్తుంచుకుని పఠించడం పట్ల ఆధ్యాత్మిక వేత్తలు సైతం విస్మయం వ్యక్తం చేస్తున్నారు. స్వర్ణ పతకాలు సాధించిన వారిలో కే. వేదార్యన్, వి. శ్యామ శతాక్షి, పి. కార్తికేయ, ఆర్. రాజి, ఆర్. రేష్మిత, కే. హేమాన్విత, టి. క్రిషిత మరియు వి. రామ మనోహర్ ఉన్నారు. వీరందరూ మే 10వ తేదీన మైసూరులో జరగనున్న ప్రత్యేక కార్యక్రమంలో పరమపూజ్య శ్రీ గణపతి సచ్చితానంద స్వామిజీ చేతుల మీదుగా బంగారు పతకాలను అందుకోనున్నారు. విద్యార్థులకు నిరంతరం శిక్షణ ఇచ్చి, ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయురాలు సునీత గారిని అందరూ ప్రశంసించారు. ఈ ఘనవిజయం సాధించిన విద్యార్థులనుమండల విద్యాశాఖ అధికారిఎన్. దామోదర్ ప్రసాద్, కె ఎస్ యం విద్యాసంస్థల కరస్పాండెంట్కోటగిరి ప్రవీణ్ , డైరెక్టర్ కోటగిరి శ్రావణి , ప్రిన్సిపాల్తాళ్లూరి రామారావు , మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల్లోని క్రమశిక్షణ, పట్టుదలే వారిని ఈ స్థాయికి చేర్చాయని వారు కొనియాడారు.

## శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి బుర్రకథ విజయవంతం.





**నేలకొండపల్లి ఏప్రిల్ 9**
**ప్రజా వేదిక న్యూస్**

శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి బుర్రకథ నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామంలో అంతరించిపోతున్న గ్రామీణ కలలను ఓ మహానుభావుడు బుర్రకథ రూపంలో శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి బుర్రకథ. గత ఐదు రోజులుగా గ్రామంలోని జనాలను కథ చూస్తున్నంత సేపు గ్రామంలోని ప్రజలు మైమరచి పోయి కూర్చుని వింటున్నారు బుర్రకథ ప్రధాన కథకుడు డి రాములు, వింటే వీరబ్రహ్మం స్వామి చరిత్ర వినాలి- తింటే మినప గారెలే తినాలి. తబలా కథకులు జి వెంకన్న, జి కృష్ణమూర్త, హాస్యవల్లర్లు జనాన్ని మంత్ర ముగ్ధుల్ని చేశాయి. కార్యక్రమం కు సహాయ సహకారాలు అందించేవారు విశ్వబ్రాహ్మణద సేవా సంఘం చెన్నారం డి నాగ బ్రహ్మాచారి, డి శ్రీనివాస చారి, నరసింహ చారి, వి రామాచారి, , కే సాయి చారి, ఆర్ రామకృష్ణ చారి, వేణు, డి వాసుదేవా చారి, సాయి, ఎం రాజ్యలక్ష్మి, గ్రామ పెద్దలు గ్రామ సర్పంచ్, ద బట్ట పోతుల నాగమణికిరణ్, మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## కోమట్ల గూడెం గ్రామంలో మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం.



-ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఆధ్వర్యంలో...

**చింతకాని ఏప్రిల్ 09 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు**

చింతకాని మండల పరిధిలో కోమట్ల గూడెం గ్రామంలో గురువారం నాడు మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోమట్ల గూడెం గ్రామ సర్పంచ్ కొండూరి పరిశుద్ధ రావు మరియు ఆత్మ కమిటీ డైరెక్టర్ కూరపాటి శిరీష ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ కొండూరి పరిశుద్ధరావు, జమ్ముల జితేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, వెంకటరామిరెడ్డి, బొగ్గవరపు శ్రీను,రాయల శ్రీను,జానకి రాములు, సత్యమారెడ్డి,బాబుల్ రెడ్డి,గ్రామ రైతులు,మరియు గ్రామ పెద్దలు, తదితరులు,పాల్గొన్నారు.

## గోపే ఈశ్వర్ హఠాన్మరణం బాధాకరం గుండా ఉపేందర్ రెడ్డి,..

**కూసుమంచి ఏప్రిల్ 9 ప్రజా వేదిక న్యూస్**



కూసుమంచి మండల కేంద్రంలో హఠాన్మరణం చెందిన యువకుడు గోపే ఈశ్వర్ చిత్ర పటానికి పూల మాలతో శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపినబీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపే ఈశ్వర్ హఠాన్మరణం దిగ్రాబంతి కలిగిస్తుంది , అందరితో కలివిడిగా ఉండే గోపె ఈశ్వర్ ఇక లేడు అనే విషయం జీర్ణించుకోలేక పోతున్నాము.చిన్న వయస్సులో, తల్లి తండ్రులకు చేదోడు వాదోడుగా ఉండవలసిన సమయంలో వారి హఠాన్మరణం అత్యంత బాధాకరం. కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి అని కోరుచున్నాము.ఈలాంటి పరిస్థితి లో ఆ భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని ప్రార్థిస్తున్నాము. ఈ కార్యక్రమంలోమంద చంద్ర శేఖర్ గౌడ్, నరేష్, అఖిల్, గురువయ్య , రాజయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## వడ్లు, మొక్కజొన్నలను వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి: ఎమ్మార్వోకు బీఆర్ఎస్ వినతి..



**నేలకొండపల్లి ఏప్రిల్ 9 ప్రజా వేదిక న్యూస్**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో రైతుల సమస్యలపై బీఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆందోళన చేపట్టారు.బీఆర్ఎస్ నాయకులు ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకుని వడ్లు, మొక్కజొన్న పంటలకు వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ నేలకొండపల్లి తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు.కొనుగోలు కేంద్రాలు ఆలస్యమవుతున్న కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

రైతులు పండించిన పంటకు సరైన మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే 50% వరి కోతలు పూర్తైనా కొనుగోలు కేంద్రాలు లేక రైతుల ఆందోళన. చెందుతున్నారు.ఈ కార్యక్రమంలోనేలకొండపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య, నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి శీలం వెంకటలక్ష్మి, నాచుపల్లి తన్నీరు సత్యనారాయణ,తిరుమలాపురం గ్రామం సర్పంచ్ కమదన ప్రవీణ్, మరికంటి రేణుబాబు, లింగం ఎలమంద, సోడెపొంగు ఈశ్వరి,బీఆర్ఎస్ నాయకులు ఎస్.కె హుస్సేన్,మండలం సోషల్ మీడియా అధ్యక్షులు మాదాసు ఆదాం, సోడెపొంగు ప్రశాంత్, పగిడికత్తుల శ్రీకాంత్, ముప్పవరపు కిషోర్, రేపాకుల సూరయ్య, పగిడికత్తుల సిద్దు, బొనిగల భార్గవ్, జిల్లపల్లి గోపాలకృష్ణ, మరియు రైతులు పాల్గొన్నారు.

# కూతురు వివాహానికి మంత్రి సీతక్కను ఆహ్వానించిన గోపాల్.

**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,ఏప్రిల్ 9.**



బయ్యారం మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరి హెచ్ పి గ్యాస్ ఏజన్సీ యజమాని భావ్ సింగ్ గోపాల్ తన కూతురు జాన్సీ వివాహానికి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్కను కొత్తపేట సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పెళ్లి పత్రికను మంత్రి చేతికి అందజేశారు.ఈ సందర్భంగా సీతక్కను వివాహానికి హాజరు అవ్వాలని కోరారు.ఆహ్వానాన్ని స్వీకరించిన మంత్రి ఆత్మీయంగా పలకరించారు.జాన్సీ వివాహం ఈ నెల 11 తేదీన ఉదయం 11 గంటలకు వేణిగళ్ళ ప్రజా వేదికలో జరుగుతుందనీ మంత్రి కీ తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమల ప్రభాకర్ రెడ్డి, బానోత్ నాగరాజు,తమ్మిశెట్టి వెంకటపతి,రామచంద్ర పురం సర్పంచ్ వనిత తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల పట్ల శాపంగా మారిన ఆన్లైన్ హాజరు.దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి.

**బోనకల్ ఏప్రిల్ 09 ప్రజావేదిక ప్రతినిధి: సుమన్**

యూపీఏ ప్రభుత్వం నిరుపేదలకు 100రోజులు కల్పించాలని ఏర్పాటు చేసిన ఈ ఖచ్చితమైన ప్రభుత్వ పథకంను బిజెపి దాని యొక్క రూపురేఖలు మార్చడంతో పాటు కూలీల పట్ల ఆన్లైన్ హాజరు నియమం పెట్టింది. ఈ ఆన్లైన్ నియమము పై సంబంధిత సిబ్బందికి తగినంత శిక్షణ ఇవ్వకపోవడంతో కొన్ని రోజులు పని చేసే టైం లో హాజరు పడటం మరికొన్ని రోజులు పడకుండా ఉంటాం ఇలా ఈకేవేసి చేపించుకోమంటూ ఫిల్డ్ అసిస్టెంట్స్ ఉచిత సలహాలు ఇవ్వటం జరుగుతుంది ఆధార్ కేంద్రాల చుట్టూ తిరగటం, ఆధార్ కేంద్రంలో అప్డేట్ అని మెసేజ్ వచ్చినా కూడా ఆధార్ లో చేంజ్ అయిన కూడా ఆన్లైన్ హాజరు యాప్ దగ్గర మళ్లీ అటెండెన్స్ తీసుకోకపోవడం ఇలాంటి నియమ నిబంధన వలన అటు పనికి దూరం అవుతూ ఇటు దిక్కుతోచని స్థితిలో గ్రామీణ పేదలు ఉన్నారు. దీనిపై సిబ్బంది, అధికారులు కూడా సరిగా స్పందించకపోవడం వల్ల రకరకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని కూలీలు వాపోతున్నారు.

## శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి బుర్రకథ విజయవంతం.





**నేలకొండపల్లి ఏప్రిల్ 9 ప్రజా వేదిక న్యూస్**

శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి బుర్రకథ నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామంలో అంతరించిపోతున్న గ్రామీణ కలలను ఓ మహానుభావుడు బుర్రకథ రూపంలో శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి బుర్రకథ. గత ఐదు రోజులుగా గ్రామంలోని జనాలను కథ చూస్తున్నంత సేపు గ్రామంలోని ప్రజలు మైమరచి పోయి కూర్చుని వింటున్నారు బుర్రకథ ప్రధాన కథకుడు డి రాములు, వింటే వీరబ్రహ్మం స్వామి చరిత్ర వినాలి- తింటే మినప గారెలే తినాలి.

తబలా కథకులు
జి వెంకన్న, జి కృష్ణమూర్త, హాస్యవల్లర్లు జనాన్ని మంత్ర ముగ్దుల్ని చేశాయి.
కార్యక్రమం కు సహాయ సహకారాలు అందించేవారు
విశ్వబ్రాహ్మణ సేవా సంఘం చెన్నారం
డి నాగ బ్రహ్మాచారి,
డి శ్రీనివాస చారి, నరసింహ చారి, వి రామాచారి, , కే సాయి చారి, ఆర్ రామకృష్ణ చారి, వేణు, డి వాసుదేవా చారి, సాయి, ఎం రాజ్యలక్ష్మి,
గ్రామ పెద్దలు గ్రామ సర్పంచ్, బట్ట పోతుల నాగమణికిరణ్, మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# కొత్త కార్పొరేషన్లలో 17 శాతం

మున్సిపాల్టీల్లో 13 శాతం అద్దె భత్యం మంజూరు చేయాలి : రెండవ వేతన సవరణ సంఘం చైర్మెన్‌కు టీఎస్‌యూటీఎఫ్ వినతి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



కొత్త కార్పొరేషన్లలో 17శాతం, మున్సిపాల్టీల్లో 13శాతం ఇంటి అద్దె భత్యం మంజూరు చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి, ప్రధాన కార్యదర్శి ఎ. వెంకట్, కోశాధికారి టి. లక్ష్మారెడ్డి కోరారు. ఈమేరకు గురువారం రెండవ వేతన సవరణ సంఘం చైర్మెన్ శివశంకర్, సభ్యులు ఏ.రామయ్యకు వారు వినతిపత్రం అందజేశారు. నూతనంగా అప్‌గ్రేడ్ అయిన మున్సిపల్ కార్పొరేషన్లకు, వాటి శివారు ఎనిమిది కిలోమీటర్ల పరిధిలోని గ్రామాలకు 17శాతం, నూతన మున్సిపాల్టీలకు, వాటి శివారు ఎనిమిది కిలోమీటర్ల పరిధిలోని గ్రామాలకు 13 శాతం ఇంటి అద్దె భత్యం ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ 1.07.2023 నాటి ఆర్థిక పరిస్థితిపై ఆధారపడి తమ సిఫారసులుంటాయని పేర్కొన్నారు. నగరాలు, పట్టణాలకు జనాభా ప్రాతిపదికన ప్రభుత్వమే ఇంటి అద్దె భత్యం మంజూరు చేయాలని తమ సిఫారసుల్లో ఉంటుందని తెలిపారు. గత పీఆర్సీ జీవో 53 ప్రకారం అర్హత గల నగరాలు, పట్టణాలకు పెంచిన హెచ్ఆర్ఏ వెంటనే మంజూరు చేయాలని ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శికి సచివాలయంలో వారు వినతిపత్రం అందజేశారు.

# విద్యార్థులకు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా సైకిళ్ల పంపిణీ





-- రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డ చదువుకోవడానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తాం. డిప్యూటీ సీఎం

బోనకల్ ఏప్రిల్ 09

ప్రజావేదిక ప్రతినిధి: సుమన్

అక్షరమే ఆయుధంగా మలుచుకొని తెలంగాణ బిడ్డలు చదువుకొని బాగా ఎదగాలి, ఏ ఆయుధం తెలంగాణ బిడ్డలను నిలబెట్టలేదు కేవలం అక్షరం ద్వారానే సమ సమాజం, అంతరాలు లేని ఆదర్శ సమాజం విద్య ద్వారానే సాధ్యమవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. గురువారం ఆయన బోనకల్లు మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే ద్వారా కూడా స్పష్టమైనది అని తెలిపారు.
రాష్ట్రంలో పుట్టిన ఏ బిడ్డ అర్ధాకలితో బడికి పోకూడదు అర్ధాకలితో బడికి పోయిన విద్యార్థి సరిగా పాఠాలను అర్థం చేసుకోలేడు, చదువుపై ఏకాగ్రత చూపలేడు, ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు విద్యార్థుల మనసుకు ఎక్కవు ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న 20 లక్షల మంది విద్యార్థులకు రానున్న జూన్ రెండు నుంచి అల్పాహార పథకం ప్రారంభించనున్నట్టు ప్రకటించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు తెలిపారు. విద్య కోసం రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు పెడుతుంది ఈ పెట్టుబడి ఏది వృధా కాకూడదని ఆయన కోరారు. రాష్ట్రంలో పుట్టిన ప్రతిబిడ్డ తాను ఎంతవరకు చదువుకుంటే అంతవరకు సౌకర్యాలు కల్పించాలని, అద్భుతమైన మానవ వనరులుగా మన విద్యార్థులను తీర్చిదిద్దాలని విద్యాశాఖను చూస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి వారికి కావలసిన సౌకర్యాలు అన్ని కల్పిద్దామని తనతో స్పష్టం చేశారని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డ బాగా చదువుకోవాలి ఆర్థిక వసతులు లేక, తల్లిదండ్రులు సహాయం చేయక చదువుకోలేకపోయాం అనే బాధ రాష్ట్రంలో పుట్టిన ఏ బిడ్డకు ఉండొద్దు కార్పొరేట్ వసతులతో కూడిన విద్యను రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డకు ఉచితంగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ఈ రాష్ట్రం బాగుపడాలని కోరి కొట్లాడి ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చుకున్నాం అయితే దురదృష్టవశాత్తు గత పది సంవత్సరాలపాటు అధికారంలో ఉన్నవారు సమృద్ధిగా ఉన్న రాష్ట్ర వనరులను దేనికోసం ఖర్చు పెట్టాలో దానికి ఖర్చు పెట్టకపోవడంతో రాష్ట్రం దోపిడీకి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పుట్టిన బిడ్డలకు ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో విద్యను బోధించేందుకు రాష్ట్రంలో ఒకేసారి 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. ప్రతి పాఠశాలను 100 కోట్ల పెట్టుబడితో 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్నాం అన్నారు. ఇంగ్లీష్ మీడియం లో బోధన, క్రీడా సౌకర్యాలు, డిజిటల్ బోధన పరికరాలు, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ అక్కడే ఉండేలా క్వార్టర్లు సైతం నిర్మిస్తున్నామని వివరించారు.
అన్ని వర్గాల విద్యార్థులు ఒకే చోట చదువుకొని ఒక వసుదైక కుటుంబ భావన ఏర్పాటు చేసేందుకు ఈ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ ఆలోచనలను అర్థం చేసుకొని సహకరించాలని డిప్యూటీ సీఎం కోరారు.
యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తోపాటు రానున్న విద్యా సంవత్సరం నుంచి ప్రతి నియోజకవర్గంలో ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. మొత్తం 119 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మిస్తున్నాం, సెమీ రెసిడెన్షియల్ విధానంలో ఈ పాఠశాలలు కొనసాగుతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు కూలీ నాలి చేసుకుని వచ్చిన సంపాదనతో గ్రామానికి వచ్చే ప్రైవేటు పాఠశాల బస్సులో తమ పిల్లలను రెడీ చేసి పంపుతున్నారు వారు ఆర్థికంగా భారానికి గురవుతున్నారని ప్రభుత్వం గుర్తించి వారికి చేయూతను ఇచ్చేందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ వాహనాలు ఉదయాన్నే గ్రామాల నుంచి విద్యార్థులను తీసుకొని వస్తాయి, విద్యార్థులు రాగానే వారికి అల్పాహారం ఉచితంగా అందిస్తాం, మధ్యలో వారంలో మూడు రోజులపాటు పాలు, మూడు రోజులు పాటు రాగి జావా వంటి పోషక పదార్థాలు అందిస్తామని తెలిపారు. ఆ తర్వాత మధ్యాహ్న భోజనం విద్యాబుద్ధులు నేర్పడం, సాయంత్రం పాఠశాల ముగిసిన తర్వాత విద్యార్థులను వారి ఇళ్ల వద్ద ఉచిత రవాణా సౌకర్యంతో దించి వస్తాయి అని తెలిపారు.
తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ లో నాణ్యమైన పోషక ఆహారంతో పాటు, క్రీడా సౌకర్యాలు, కంప్యూటర్, డిజిటల్ ఎడ్యుకేషన్ వంటి ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి తీసుకు వస్తున్నామని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల కంటే ఉన్నతంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఉండబోతున్నాయని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.
ప్రైవేటు పాఠశాలలకు పేద, మధ్యతరగతి వర్గాలు ఫీజుల పేరిట చేసే ఖర్చును ఆదా చేసి ఆయా కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి పరచడంతో పాటు పేద, మధ్యతరగతి వర్గాలకు ఉచితంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.పిల్లలు బాగా చదువుకునేందుకు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తనకు తెలిసిన మిత్రులతో మాట్లాడి అమ్మ ఫౌండేషన్ ద్వారా మధిర నియోజకవర్గంలోని బోనకల్లు, మండలాల్లో ఈరోజు ఉచితంగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.